We Are in The News

Vaartha

Page: City

Date: 04, July 2010

# ప్రతిభావంతులైన ఇంజినీర్ల మ్యూజియంగా రాష్ట్రం

**యుఎస్ కౌన్సిల్ జనరల్ క్యూర్**

**గచ్చిబౌలి, జూలై 3 ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరం రాష్ట్రంలో ఎందరో విద్యార్థులు ఇంజినీరింగ్ పూర్తి చేసుకుంటున్నారని, ప్రతిభావంతులైన ఇంజినీర్లకు రాష్ట్రం మ్యూజియంగా మారిందని అమెరికా కౌన్సిల్ జనరల్ కార్నోలిస్ ఎం.క్యూర్ పేర్కొన్నారు. శనివారం గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బి)లో టాలెంట్ స్ప్రింట్ సంస్థ తమ మొదటి బ్యాచ్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ సెరిమని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన క్యూర్ మాట్లాడుతూ వస్తు ఉత్పత్తిలో చైనా ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉంటే నాణ్యమైన మానవ వనరుల ఉత్పత్తిలో భారత దేశం ముందుందన్నారు. అమెరికాతో పోల్చుకుంటే రాష్ట్రంలో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుంటున్న విద్యార్థుల సంఖ్య ఎక్కువని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉద్యోగాల్లో ఎదుర్కొనే అనుభవాలను కళాశాల ప్రాంగణంలోనే భోదించే విధంగా విద్యాభ్యాసం ఉండాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల ప్రతిభను సరైన మార్గంలో వెలికితీసే టాలెంట్ స్ప్రింట్ వంటి సంస్థలు మరిన్ని రావాల్సిన అవసరం ఉందన్నారు. టాలెంట్ స్ప్రింట్ ఎక్జిక్యూటివ్ చైర్మన్ ఎ.చౌదరి మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ రంగంలో రాష్ట్రం అగ్రగామిగా మారుతుందని, అందుకు తగ్గట్టుగా నైపుణ్యం ఉన్న ఉద్యోగులు అందుబాటులోకి రావడం లేదన్నారు. తమ చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థుల్లో ప్రతిభ ఉన్నా, దాన్ని సరైన విధంగా ఉపయోగించేకోలేక పోతున్నారని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ సంస్థలకు ఉపయోగపడే నైపుణ్యాన్ని విద్యార్థులకు తమ సంస్థ శిక్షణనిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యా ర్థుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందించడంతో పాటు సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎస్‌బి డీన్ అజిత్ రంగేన్ కర్, పీపుల్ క్యాపిటల్ ఎండి శ్రీనిరాజు, ఆప్‌ల్యాబ్స్ చైర్మన్ శశిరెడ్డి, ఇన్ఫోటెక్ చైర్మన్ బివిఆర్. మోహన్‌రెడ్డి, పొలారిస్ ఎస్‌విపి దేబాషిష్ గంగూలి, మైక్రోసాఫ్ట్ జిఎం మూర్తి ఉప్పలూరి తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కార్నోలిస్ ఎం.క్యూర్

enRight Media Relations, enright@enrightpr.com, 98498 09594